పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

## 51. అజ్ జారియాత్ సూరా పరిచయం

సూరహ్ జారియాత్ మక్కాలో అవతరించింది. ఇందులో 60 వాక్యాలు, 3 రుకూలు ఉన్నాయి. ఒకసారి హజ్రత్ అలీ (ర) మెంబరుపైకి ఎక్కి ఖుర్ఆన్ వాక్యాల గురించి ప్రవక్త (స) హదీసులను గురించి ఏ ప్రశ్న వేసినా నేను సమాధానం ఇవ్వగలను అని అన్నారు. దానికి అక్కడ ఉన్నవారిలో నుండి ఇబ్నుల్ కవా నిలబడి "ఓ అమీరుల్ మోమినీన్! (1) 'వజ్జారియాతి జర్వా' అంటే ఏమిటి? అని ప్రశ్నించారు. దానికి హజ్రత్ అలీ (రజి) 'గాలులు' అని బదులిచ్చారు.(2) 'ఫల్ హామిలాతి విఖ్రా' అంటే ఏమిటి? అని ప్రశ్నించగా, 'మేఘాలు' అని బదులిచ్చారు. (3) 'ఫల్ ముఖస్సిమాతి అమ్రా' అంటే ఏమిటి? అని ప్రశ్నించగా, 'దైవదూతలు' అని బదులిచ్చారు. అల్లాహ్ ఈ సృష్టితాలపై ప్రమాణం చేసి ప్రజలారా! వాగ్దానం చేయబడిన తీర్పుదినం, మరణానంతర జీవితం సత్యమైనది. ఇందులో ఎలాంటి అనుమానమూ లేదు. విచారణ కొరకు ఒక దినం నిర్ణయించబడింది. అల్లాహ్ తీర్పుదినం నాడు మంచివారికి మంచి ప్రతిఫలం, చెడ్డవారికి చెడ్డ ప్రతిఫలం ప్రసాదిస్తాడు అని చెప్పాడు. ఈ సూరాలోని అధిక భాగం పరలోక అంశంపై ఆధారపడి ఉన్నది. చివరిగా దేవుని ఏకత్వాన్ని గురించి ప్రస్తావించటం జరిగింది.

## 51. అజ్ జారియాత్

**ఆయత్‌లు : 60** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) దుమారాన్ని లేపే గాలుల సాక్షిగా! (2) ఆ గాలులు నీటితో నిండి ఉన్న మేఘాలను లేపుతాయి. (3) తరువాత అవి మెల్లగా సాగిపోతాయి. (4) ఆ తరువాత అవి ఒక పెద్ద కార్యాన్ని పంచుతాయి. వాస్తవం ఏమిటంటే, (5) మిమ్మల్ని ఏ విషయం గురించి భయపెట్టటం జరుగుతోందో ఆ విషయం సత్యం. (6) కర్మలకు ప్రతిఫలం లభించటం అనేది తప్పకుండా జరుగవలసి ఉన్నది. (7) మార్గాలు గల ఆకాశం సాక్షిగా! (8) మీ మాటలు పరస్పరం విరుద్ధంగా ఉన్నాయి. (9) (సత్యం నుండి) ముఖం తిప్పుకున్నవాడే దానినుండి విముఖుడయ్యాడు. (10) ఊహాగానాల ఆధారంగా నిర్ణయం చేసేవారు నాశనమవుదురుగాక!

آیاتها 60 — 51 سُوْرَةُ الذّٰرِيٰتِ مَكِّيَّةٌ — رُكُوعَاتُهَا 3

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

وَالذّٰرِيٰتِ ذَرۡوًا ۙ﴿1﴾

فَالۡحٰمِلٰتِ وِقۡرًا ۙ﴿2﴾

فَالۡجٰرِيٰتِ يُسۡرًا ۙ﴿3﴾

فَالۡمُقَسِّمٰتِ اَمۡرًا ۙ﴿4﴾

اِنَّمَا تُوۡعَدُوۡنَ لَصَادِقٌ ۙ﴿5﴾

وَّاِنَّ الدِّيۡنَ لَوَاقِعٌ ؕ﴿6﴾

وَالسَّمَآءِ ذَاتِ الۡحُبُكِ ۙ﴿7﴾

اِنَّكُمۡ لَفِىۡ قَوۡلٍ مُّخۡتَلِفٍ ۙ﴿8﴾

يُّؤۡفَكُ عَنۡهُ مَنۡ اُفِكَ ؕ﴿9﴾

قُتِلَ الۡخَرّٰصُوۡنَ ۙ﴿10﴾

https://teluguislam.net/quran/

الَّذِيْنَ هُمْ فِيْ غَمْرَةٍ سَاهُوْنَ ﴿11﴾
يَسْـَٔلُوْنَ اَيَّانَ يَوْمُ الدِّيْنِ ﴿12﴾
يَوْمَ هُمْ عَلَى النَّارِ يُفْتَنُوْنَ ﴿13﴾
ذُوْقُوْا فِتْنَتَكُمْ ؕ هٰذَا الَّذِيْ كُنْتُمْ بِهٖ
تَسْتَعْجِلُوْنَ ﴿14﴾
اِنَّ الْمُتَّقِيْنَ فِيْ جَنّٰتٍ وَّعُيُوْنٍ ﴿15﴾
اٰخِذِيْنَ مَاۤ اٰتٰىهُمْ رَبُّهُمْ ؕ اِنَّهُمْ كَانُوْا قَبْلَ
ذٰلِكَ مُحْسِنِيْنَ ﴿16﴾
كَانُوْا قَلِيْلًا مِّنَ الَّيْلِ مَا يَهْجَعُوْنَ ﴿17﴾
وَبِالْاَسْحَارِ هُمْ يَسْتَغْفِرُوْنَ ﴿18﴾
وَفِيْۤ اَمْوَالِهِمْ حَقٌّ لِّلسَّآئِلِ وَالْمَحْرُوْمِ ﴿19﴾
وَفِي الْاَرْضِ اٰيٰتٌ لِّلْمُوْقِنِيْنَ ﴿20﴾
وَفِيْۤ اَنْفُسِكُمْ ؕ اَفَلَا تُبْصِرُوْنَ ﴿21﴾
وَفِي السَّمَآءِ رِزْقُكُمْ وَمَا تُوْعَدُوْنَ ﴿22﴾
فَوَرَبِّ السَّمَآءِ وَالْاَرْضِ اِنَّهٗ لَحَقٌّ مِّثْلَ مَاۤ
اَنَّكُمْ تَنْطِقُوْنَ ﴿23﴾ هَلْ اَتٰىكَ حَدِيْثُ ع 1 23 18
ضَيْفِ اِبْرٰهِيْمَ الْمُكْرَمِيْنَ ﴿24﴾
اِذْ دَخَلُوْا عَلَيْهِ فَقَالُوْا سَلٰمًا ؕ قَالَ سَلٰمٌ ۚ
قَوْمٌ مُّنْكَرُوْنَ ﴿25﴾
فَرَاغَ اِلٰۤى اَهْلِهٖ فَجَآءَ بِعِجْلٍ سَمِيْنٍ ﴿26﴾
فَقَرَّبَهٗۤ اِلَيْهِمْ قَالَ اَلَا تَاْكُلُوْنَ ﴿27﴾

(11) వారు పరధ్యానంలో పడి, మైమరచిపోయారు. (12) అసలు ఆ తీర్పుదినం ఎప్పుడు వస్తుంది? అని అడుగుతున్నారు. (13) అది వారు అగ్నిలో దహింపజేయబడే రోజున వస్తుంది. (వారితో ఇలా అనబడుతుంది) (14) ఇక చవిచూడండి మీ అకృత్యాల రుచిని, మీరు తొందరపెడుతూ ఉన్న విషయం ఇదే. (15) అయితే భయభక్తులు కలవారు ఆ రోజున ఉద్యానవనాలలో, నీటి కాలువల మధ్య ఉంటారు. (16) వారు తమ ప్రభువు తమకు ఇచ్చిన దానిని అమితమైన సంతోషంతో తీసుకుంటారు. ఆ దినం రాకపూర్వం, వారు సత్కార్యాలు చేసేవారుగా, (17) రాత్రివేళలలో చాలా తక్కువ నిదురపోయేవారుగా, (18) అదే రాత్రి చివరి గడియలలో క్షమాపణ వేడుకునేవారుగా ఉండేవారు. (19) వారి సంపదలో యాచకులకూ, యాచించని అభిమానధనులకు హక్కుండేది. (20) (నమ్మేవారి కొరకు) భూమిలో ఎన్నో నిదర్శనాలు ఉన్నాయి, (21) స్వయంగా మీలోనూ ఉన్నాయి, మీరు ఆలోచించరా? (22) ఆకాశంలోనే ఉంది మీ ఉపాధి కూడా మీకు వాగ్దానం చేయబడుతున్నది కూడా. (23) కనుక భూమ్యాకాశాల ప్రభువు సాక్షిగా! ఇది సత్యం, మీరు ఇప్పుడు మాట్లాడుతున్నంత నమ్మకమైనది. (24) ఓ ప్రవక్తా! ఇబ్రాహీమ్ యొక్క గౌరవనీయులైన అతిథుల గాథ కూడా నీకు చేరిందా? (25) వారు అతని వద్దకు వచ్చి, మీకు సలామ్ అని అన్నారు. అతను, మీకు కూడ సలామ్. ఎవరో కొత్తవారులాగా ఉన్నారే (అని అన్నాడు). (26) తరువాత అతను మౌనంగా తన ఇంటివారి దగ్గరకు వెళ్ళి, ఒక (వేపబడిన) బలిసిన మంచి ఆవు దూడను తెచ్చి (27) అతిథుల ముందు పెట్టాడు. అతను “మీరు తినరేమిటి?” అని అడిగాడు.

| | |
|---|---|
| (28) ఆ తరువాత అతను తన మనస్సులో వారంటే భయపడ్డాడు. వారు 'భయపడకండి' అని అన్నారు. వారు అతనికి ఒక జ్ఞాన సంపన్నుడైన కుమారుడు జన్మిస్తాడని శుభవార్త వినిపించారు. (29) ఇది విన్నంతనే అతని భార్య అరుస్తూ బయటికి వచ్చి, నెత్తీనోరూ బాదుకుంటూ, "అవ్వ, ముసలిదానిని. గొడ్రాలిని కూడా" అని అన్నది. (30) అప్పుడు వారు, నీ ప్రభువు ఇదే అన్నాడు, ఆయన వివేకవంతుడూ, అన్నీ తెలిసినవాడూను అని అన్నారు. | فَأَوْجَسَ مِنْهُمْ خِيفَةً ۖ قَالُوا لَا تَخَفْ ۖ وَبَشَّرُوهُ بِغُلَامٍ عَلِيمٍ ﴿28﴾ فَأَقْبَلَتِ امْرَأَتُهُ فِي صَرَّةٍ فَصَكَّتْ وَجْهَهَا وَقَالَتْ عَجُوزٌ عَقِيمٌ ﴿29﴾ قَالُوا كَذَٰلِكِ قَالَ رَبُّكِ ۖ إِنَّهُ هُوَ الْحَكِيمُ الْعَلِيمُ ﴿30﴾ |

1 – 30 వాక్యాల వివరణలు

వాక్యాల సంబంధం :

ప్రారంభ వాక్యాల్లో హెచ్చరించటం జరిగింది. దైవశిక్షను ఎగతాళి చేస్తున్న వారికి ఆ దైవశిక్ష వాస్తవమని, అది వచ్చి తప్పకుండా మీపై పడుతుందని స్పష్టపరచబడింది. ఆ తరువాత అల్లాహ్ పరలోకానికి సిద్ధమౌతున్న విశ్వాసులను గురించి ప్రస్తావించాడు. వీరు నమాజ్ ఆచరిస్తారు, క్షమాపణ కొరకు ప్రార్థిస్తూ ఉంటారు. ఇంకా అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తూ ఉంటారు. ఆ తరువాత వాక్యాల్లో ఇబ్రాహీమ్, లూత్ (అ)ల గురించి పేర్కొనటం జరిగింది.

వాక్యాల వ్యాఖ్యానం :

అలీ బిన్ అబీతాలిబ్ ఒకసారి కూఫా మస్జిద్‌లో ప్రసంగిస్తున్నారు. ఇబ్నుల్ కనా అనే వ్యక్తి నాలుగు ప్రారంభవాక్యాలను గురించి ప్రశ్నించాడు. అలీ (ర) సుడిగాలి, మేఘాలు, పడవలు, దైవదూతలు అని సమాధానం ఇచ్చారు. అల్లాహ్ ఈ సృష్టితాలపై ప్రమాణం చేసి మరణానంతర జీవితం, విచారణ దినం వాస్తవాలని, మంచి వారికి మంచి ప్రతిఫలం, చెడ్డవారికి చెడు ప్రతిఫలం ఇవ్వబడుతుందని పేర్కొన్నాడు. (తైసీరుర్రహ్మాన్)

తీర్పుదినాన్ని అనుమానించే వారిపై అల్లాహ్ అభిశాపం :

ఖురాసూన్ అంటే అసత్యం. (అబస : 17) అంటే ఇది శాపం, అసత్యం పలికేవారు నాశనం అగుగాక, మరణానంతర జీవితాన్ని, పరలోకాన్ని నమ్మనివారు నాశనం అగుగాక! విశ్వాసులను ఆదరించటం జరుగుతుంది. విశ్వాసులు స్వర్గంలో ఉంటారు, సెలయేళ్ళలో ఉంటారు. కాని పాపాత్ములు నరకంలో గొలుసులలో బేడీలలో బంధించబడి ఉంటారు. వారిపై అల్లాహ్ శాపం అవతరిస్తూ ఉంటుంది.

అబ్దుల్లాహ్ బిన్ సలామ్ (రజి) ఉల్లేఖనం : మహాప్రవక్త (స) మదీనా వచ్చినపుడు ప్రజలు ఆయన్ని కలుసుకునే నిమిత్తం తండోపతండాలుగా వచ్చారు. నేనూ వారిలో ఉన్నాను. నేను ఆయన ముఖాన్ని చూసి ఆయన సత్యవంతుడని నిర్ధారించుకున్నాను. ముందు నేను ఆయన నోట నేను విన్న మొట్టమొదటి హదీసు ఇది : "ప్రజలారా! అన్నం తినిపించండి, బంధువుల హక్కు ఇవ్వండి. ఇంకా ప్రజలు ఆదమరచి నిద్రిస్తున్న సమయంలో లేచి నమాజు ఆచరించండి, సురక్షితంగా స్వర్గంలో ప్రవేశిస్తారు." (సహీహ్ అల్ జామె లిల్ అల్‌బానీ – 7865)

రాత్రి చివరి జాములో అల్లాహ్‌ను క్షమించమని వేడుకుంటారు. రాత్రి వేళల్లో నమాజు ఆచరిస్తారు. (3 : 17) అల్లాహ్ ప్రతిరాత్రి చివరి జాములో ప్రాపంచిక ఆకాశానికి దిగి వస్తాడు. ఇలా అంటాడు : పశ్చాత్తాపం చెందే

వారెవరయినా ఉన్నారా? నేను వారి పశ్చాత్తాపాన్ని ఆమోదిస్తాను. క్షమాభిక్ష కోరేవారెవరైనా ఉన్నారా? నేను క్షమిస్తాను. అడిగేవాడెవడైనా ఉన్నాడా? నేను అతని విన్నపాన్ని నెరవేరుస్తాను.” (సహీహ్ బుఖారీ – హ.నెం.1077)

విశ్వసించే వారికొరకు భూమిలోనూ అనేక సూచనలు ఉన్నాయి. ఇవన్నీ ఆయన శక్తియుక్తులను, గొప్పతనాన్ని, ఆధిక్యతను చాటుతున్నాయి. జంతువులు, మైదానాలు, కొండలు, పర్వతాలు, అడవులు, నదులు, సముద్రాలు, జాతులు, భాషలు, రంగులు, గుణాలు, బుద్ధులు, ఆలోచనలు, వీటన్నిటిలో దైవనిదర్శనాలు ఉన్నాయి. ప్రతి వస్తువు దాని స్థానంలో తన బాధ్యతను నిర్వర్తిస్తుంది. ఇవన్నీ అల్లాహ్‌యే ప్రభువని సాక్ష్యం ఇస్తున్నాయి. అందువల్ల మానవులు తమ శరీరం గురించి తమ ఉనికి పట్ల ఆలోచిస్తే అల్లాహ్ గొప్పతనం తప్పకుండా ప్రస్ఫుటం అవుతుంది.

అల్లాహ్ ప్రమాణం చేసి తీర్పుదినం తప్పకుండా రానున్నదని మరణానంతర జీవితం ఉందని, పరలోకం ఉందని వాగ్దానం చేసి ఉన్నాడు. ఇందులో ఎంతమాత్రం అనుమానం లేదు.

దైవదూతలు వచ్చి ఇబ్రాహీమ్ (అ)కు సలామ్ చేశారు. ఇబ్రాహీమ్ (అ) వారి సలామ్‌కు ప్రతి సలామ్ చేసారు. అంటే ఎవరైనా మీకు ‘సలామ్’ చేస్తే అంతకంటే మంచిగా ‘ప్రతిసలామ్ చేయండి’ లేదా వారిలా ప్రతిసలామ్ చేయండి.

26, 27 : ఆ తరువాత ఇబ్రాహీమ్ (అ) ఇంట్లోకి వెళ్లారు. ఒక మంచి దూడను జిబహ్ చేసి కాల్చారు. దాన్ని వారికి సమర్పించారు. “మీరు తినరెందుకు” అని ప్రశ్నించారు.

28 : అతిథులు ఆతిథ్యం స్వీకరించకపోవటం వల్ల ఇబ్రాహీమ్ (అ) భయపడ్డారు. అప్పుడు వారు మీరు భయపడవద్దని, మేము లూత్ జాతివైపు పంపబడ్డామని తెలియపరిచారు. అది విన్న ఇబ్రాహీమ్ (అ) భార్య సంతోషం వ్యక్తం చేసింది. ఆ తరువాత ఆ దైవదూతలు ఇస్‌హాఖ్, యాఖూబ్‌ల శుభవార్తను తెలియజేసారు. ఇది విని ఇబ్రాహీమ్ (అ) భార్య నేనూ, నా భర్త ముసలివాళ్ళం, మాకెలా సంతానం కలుగుతుంది అని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అప్పుడు దైవదూతలు “అల్లాహ్ ఆదేశంపై ఆశ్చర్యం ఏముందీ, ఓ ఇబ్రాహీమ్ కుటుంబ సభ్యులారా! మీపై అల్లాహ్ కరుణాకటాక్షాలు కురుస్తున్నాయి. నిస్సందేహంగా సర్వస్తోత్రాలు అల్లాహ్ కొరకే. ఆయనే ఇబ్రాహీమ్‌కు జ్ఞాన సంపన్నుడైన కుమారుని శుభవార్త అందజేసాడు” అని అన్నారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

(31) ఇబ్రాహీమ్, "దైవదూతలారా! మీరు ఏ మహాభాగ్యం నిమిత్తం వచ్చారు" అని అడిగాడు. (32) వారు ఇలా అన్నారు, "మేము ఒక నేరస్తుల జాతి వైపునకు పంపబడ్డాము (33) దానిమీద కాల్చబడిన మట్టి రాళ్ళను వర్షింపజేయటానికి. (34) అవి నీ ప్రభువు దృష్టిలో హద్దులు మీరినవారి కొరకు గుర్తువేయబడిన రాళ్లు. (35) తరువాత మేము విశ్వాసులందరినీ ఆ జనవాసం నుండి బయటకు తీసుకువచ్చాము. (36) అక్కడ మేము ఒకే ఒక్క గృహాన్ని తప్ప మరే ముస్లిమ్ గృహాన్నీ చూడలేదు. (37) ఆ తరువాత అక్కడ మేము వ్యధాభరితమైన శిక్షకు భయపడేవారి కొరకు కేవలం ఒకే ఒక్క సూచనను విడిచిపెట్టాము.

قَالَ فَمَا خَطْبُكُمْ أَيُّهَا الْمُرْسَلُونَ ﴿31﴾
قَالُوا إِنَّا أُرْسِلْنَا إِلَىٰ قَوْمٍ مُّجْرِمِينَ ﴿32﴾
لِنُرْسِلَ عَلَيْهِمْ حِجَارَةً مِّن طِينٍ ﴿33﴾
مُّسَوَّمَةً عِندَ رَبِّكَ لِلْمُسْرِفِينَ ﴿34﴾
فَأَخْرَجْنَا مَن كَانَ فِيهَا مِنَ الْمُؤْمِنِينَ ﴿35﴾
فَمَا وَجَدْنَا فِيهَا غَيْرَ بَيْتٍ مِّنَ الْمُسْلِمِينَ ﴿36﴾
وَتَرَكْنَا فِيهَا آيَةً لِّلَّذِينَ يَخَافُونَ الْعَذَابَ
الْأَلِيمَ ﴿37﴾

31 – 37 వాక్యాల వ్యాఖ్యానం :

31 : అంటే ఈ దైవదూతలు ఏదో ముఖ్య ఉద్దేశ్యంతోనే వచ్చారని ఇబ్రాహీమ్ (అ) గ్రహించారు. అందువల్లే భయం తొలగిన తర్వాత, పుత్ర శుభవార్త అందినవెంటనే మీరెందుకు వచ్చారని? ప్రశ్నిచారు. అప్పుడు ఆ దైవదూతలు, మేము ఒక నేరస్తుల జాతి వద్దకు పంపబడ్డాము అని, దానిపై కాల్చిన గులకరాళ్ళు కురిపిస్తామని, వాటిపై ప్రతి ఒక్కరి పేర్లు ఉన్నాయని తెలిపారు.

అల్లాహ్ లూత్ (అ)ను, వారి కుటుంబాన్నీ అక్కడి నుండి వెళ్ళిపొమ్మని ఆదేశించాడు. వారు శిక్ష నుండి తప్పించుకుంటారని. వీరు కేవలం ముగ్గురే ముగ్గురు. లూత్ మరియు అతని ఇద్దరు కుమార్తెలు. అతని భార్య విశ్వసించలేదు, అందువల్లే ఆమె కూడా తుదముట్టించబడింది. ఈ ముగ్గురితో పాటు మరో 10 మంది ముస్లిములు కూడా ఉన్నారని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం. వీరిని గురించి 35వ వాక్యంలో విశ్వాసి అని, 36వ వాక్యంలో ముస్లిమ్ అని పేర్కొనడం జరిగింది. ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రతి విశ్వాసి ముస్లిమ్ అవుతాడు. ప్రతి ముస్లిమ్ విశ్వాసి కాడు. ఎందుకంటే ఇస్లామ్ విధులను ఆచరించే వాడి మనసులో విశ్వాసం ఉందో లేదో మనం చెప్పలేము.

ఒక హదీసులో ప్రవక్త (స) ఇస్లాం గురించి వివరించారు. ఇస్లాం అంటే పవిత్ర వచనం "లా ఇలాహ ఇల్లల్లాహ్" సాక్ష్యం, నమాజ్ స్థాపించటం, జకాత్ చెల్లించడం, బైతుల్లాహ్ సందర్శించటం, రమజాన్ ఉపవాసాలు ఉంచటం. అదేవిధంగా విశ్వాసం అంటే అల్లాహ్‌ను, దైవదూతలను, దైవగ్రంథాలను, దైవప్రవక్తలను, జాతకాన్నీ, పరలోకాన్ని విశ్వసించటం, ఈ హదీసుద్వారా ఇస్లాం–ఈమాన్‌కు మధ్యనున్న తేడా విశదమయిపోతుంది. (తైసీరుర్రహ్మాన్)

37 : అంటే మేము లూత్ జాతి యొక్క ప్రాంతాన్ని ప్రజల కొరకు గుణపాఠంగా, దుర్వాసన గల ఒక జల సంధిగా మార్చివేసాము. ఇందులో విశ్వాసుల కొరకు ఒక గుణపాఠం ఉంది. ఎందుకంటే అల్లాహ్ శిక్ష అంటే వారికి ఎంతో భయం. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

وَفِيْ مُوْسٰۤى اِذْ اَرْسَلْنٰهُ اِلٰى فِرْعَوْنَ بِسُلْطٰنٍ
مُّبِيْنٍ ﴿38﴾
فَتَوَلّٰى بِرُكْنِهٖ وَقَالَ سٰحِرٌ اَوْ مَجْنُوْنٌ ﴿39﴾
فَاَخَذْنٰهُ وَجُنُوْدَهٗ فَنَبَذْنٰهُمْ فِى الْيَمِّ
وَهُوَ مُلِيْمٌ ؕ ﴿40﴾ وَفِيْ عَادٍ اِذْ اَرْسَلْنَا عَلَيْهِمُ
الرِّيْحَ الْعَقِيْمَ ۚ ﴿41﴾
مَا تَذَرُ مِنْ شَيْءٍ اَتَتْ عَلَيْهِ اِلَّا جَعَلَتْهُ
كَالرَّمِيْمِ ؕ ﴿42﴾
وَفِيْ ثَمُوْدَ اِذْ قِيْلَ لَهُمْ تَمَتَّعُوْا حَتّٰى حِيْنٍ ﴿43﴾
فَعَتَوْا عَنْ اَمْرِ رَبِّهِمْ فَاَخَذَتْهُمُ الصّٰعِقَةُ
وَهُمْ يَنْظُرُوْنَ ۙ ﴿44﴾ فَمَا اسْتَطَاعُوْا مِنْ
قِيَامٍ وَّمَا كَانُوْا مُنْتَصِرِيْنَ ﴿45﴾
وَقَوْمَ نُوْحٍ مِّنْ قَبْلُ ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمًا
فٰسِقِيْنَ ۧ ﴿46﴾ ع 2 23 1
وَالسَّمَآءَ بَنَيْنٰهَا بِاَيْىدٍ وَّاِنَّا لَمُوْسِعُوْنَ ﴿47﴾
وَالْاَرْضَ فَرَشْنٰهَا فَنِعْمَ الْمٰهِدُوْنَ ﴿48﴾
وَمِنْ كُلِّ شَيْءٍ خَلَقْنَا زَوْجَيْنِ لَعَلَّكُمْ
تَذَكَّرُوْنَ ﴿49﴾ فَفِرُّوْۤا اِلَى اللّٰهِ ؕ اِنِّيْ لَكُمْ مِّنْهُ
نَذِيْرٌ مُّبِيْنٌ ۚ ﴿50﴾

(38) మరియు మూసా (అ) గాథలో (కూడా సూచన ఉన్నది) మేము అతనిని స్పష్టమైన ప్రమాణంతో ఫిరౌన్ వద్దకు పంపాము. (39) అతడు తన బలాన్ని చూసుకొని విర్రవీగాడు. ఇతడు మాంత్రికుడు లేదా పిచ్చివాడు అని అన్నాడు. (40) చివరకు మేము అతడినీ, అతడి సైన్యాలనూ పట్టుకున్నాము. వారందరినీ సముద్రంలోనికి విసరివేశాము. అతడు నిందింపదగినవాడుగా మిగిలిపోయాడు. (41) ఆద్ జాతిలో (మీ కొరకు ఒక సూచన ఉన్నది) అప్పుడు మేము వారి మీదకు ఒక వినాశకరమైన గాలిని పంపాము. (42) అది దేనిపై వీచినా, దానిని నాశనం చేసి మరీ వదలిపెట్టింది. (43) అదేవిధంగా సమూద్ జాతిలో. అప్పుడు వారికి ఒక నిర్ణీత కాలం వరకు సుఖాలను అనుభవిస్తూ ఉండండి అని చెప్పటం జరిగింది. (44) కాని ఇలా హెచ్చరించినప్పటికీ వారు తమ ప్రభువు ఆదేశాన్ని తిరస్కరించారు. తత్కారణంగా వారు చూస్తూ ఉండగానే హఠాత్తుగా విరుచుకుపడే ఒక ఆపద వారిని చుట్టుముట్టింది. (45) తరువాత వారికి లేచి నిలబడే శక్తి కూడా లేకుండాపోయింది; వారు తమను తాము రక్షించుకోనూ లేకపోయారు. (46) వారందరికంటే ముందు మేము నూహ్ జాతిని నాశనం చేశాము. ఎందుకంటే, వారు చాలా దుర్మార్గులు. (47) మేము ఆకాశాన్ని మా స్వహస్తాలతో (స్వశక్తితో) నిర్మించాము. మేము అలా చేసే సామర్థ్యం కలిగి ఉన్నాము. (48) మేము భూమిని పరిచాము. మేము ఎంతో చక్కగా పరిచేవారము. (49) ప్రతి వస్తువునూ మేము జంటలుగా సృష్టించాము, బహుశా మీరు గుణపాఠం నేర్చుకుంటారని. (50) కనుక పరుగెత్తండి అల్లాహ్ వైపునకు, నేను ఆయన తరఫున మీకు స్పష్టంగా హెచ్చరికచేసేవాడుగా వచ్చాను.

(51) అల్లాహ్‌తో పాటు మరెవరినీ ఆరాధ్యులుగా చేసుకోకండి. నేను ఆయన తరఫున మీకు స్పష్టంగా హెచ్చరించేవాణ్ని మాత్రమే. (52) ఇలాగే వారికి పూర్వపు జాతుల వద్దకు కూడా పంపడం జరిగింది, “ఇతడు మాంత్రికుడు లేదా పిచ్చివాడు” అని నిందింపబడనటువంటి ఏ ప్రవక్తా రాలేదు.

(53) ఈ విషయం గురించి వారంతా పరస్పరం కూడబలుక్కున్నారా ఏమిటి? అది కాదు, అసలు వారంతా హద్దులు మీరినవారు. (54) కనుక ప్రవక్తా! వారి నుండి ముఖం మరల్చుకో. నీపై ఎలాంటి ఆక్షేపణా ఉండదు. (55) అయితే ఉపదేశిస్తూ ఉండు. ఎందుకంటే, ఉపదేశం, విశ్వాసులకు ప్రయోజనకరమైనది. (56) నేను జిన్నాతులనూ, మానవులనూ నా ఆరాధనకు తప్ప మరి దేని కొరకూ సృష్టించలేదు. (57) నేను వారి నుండి ఎలాంటి ఉపాధినీ కోరను; వారు నాకు ఆహారం పెట్టాలనీ నేను కోరను. (58) అల్లాహ్ స్వయంగా ఉపాధి ప్రదాత, గొప్ప శక్తిసంపన్నుడు, అత్యంత దృఢమైనవాడూను. (59) కనుక అన్యాయానికి పాల్పడిన వారి భాగానికి కూడా అటువంటి శిక్షయే సిద్ధంగా ఉంది, వారి వంటి ప్రజలకు లభించినటువంటిది, దానికై వారు నన్ను తొందరపెట్టకూడదు. (60) చివరకు ఆ రోజున అవిశ్వాసానికి పాల్పడిన వారికి వినాశం కలుగుతుంది. ఆ రోజును గురించే వారిని భయపెట్టటం జరుగుతోంది.

وَلَا تَجۡعَلُوۡا مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ ؕ اِنِّىۡ لَـكُمۡ مِّنۡهُ نَذِيۡرٌ
مُّبِيۡنٌ ۚ﴿51﴾
كَذٰلِكَ مَاۤ اَتَى الَّذِيۡنَ مِنۡ قَبۡلِهِمۡ مِّنۡ رَّسُوۡلٍ اِلَّا
قَالُوۡا سَاحِرٌ اَوۡ مَجۡنُوۡنٌ ۚ﴿52﴾
اَتَوَاصَوۡا بِهٖ ۚ بَلۡ هُمۡ قَوۡمٌ طَاغُوۡنَ ۚ﴿53﴾
فَتَوَلَّ عَنۡهُمۡ فَمَاۤ اَنۡتَ بِمَلُوۡمٍ ۖ﴿54﴾
وَّذَكِّرۡ فَاِنَّ الذِّكۡرٰى تَنۡفَعُ الۡمُؤۡمِنِيۡنَ﴿55﴾
وَمَا خَلَقۡتُ الۡجِنَّ وَالۡاِنۡسَ اِلَّا لِيَعۡبُدُوۡنِ﴿56﴾
مَاۤ اُرِيۡدُ مِنۡهُمۡ مِّنۡ رِّزۡقٍ وَّمَاۤ اُرِيۡدُ اَنۡ
يُّطۡعِمُوۡنِ﴿57﴾
اِنَّ اللّٰهَ هُوَ الرَّزَّاقُ ذُو الۡقُوَّةِ الۡمَتِيۡنُ﴿58﴾
فَاِنَّ لِلَّذِيۡنَ ظَلَمُوۡا ذَنُوۡبًا مِّثۡلَ ذَنُوۡبِ اَصۡحٰبِهِمۡ
فَلَا يَسۡتَعۡجِلُوۡنِ﴿59﴾
فَوَيۡلٌ لِّلَّذِيۡنَ كَفَرُوۡا مِنۡ يَّوۡمِهِمُ الَّذِىۡ
يُوۡعَدُوۡنَ ۚ﴿60﴾ ع 3 14 2

38 – 60 వాక్యాల సంబంధం :

వెనుకటి వాక్యాల్లో పరలోకం సత్యమని చెప్పబడింది. మంచి–చెడు సమానం కాలేవని, చెడుకు శిక్ష, మంచికి బహుమానం ఉన్నాయని, అల్లాహ్‌కు సాటి కల్పిస్తే నరకంలోనికి వెళ్ళవలసి వస్తుందని, ఏక దైవారాధన పాటిస్తే స్వర్గంలోనికి వెళ్ళగలమని, పరలోకంలో విచారించటం తప్పనిసరి అని, దీనికి ఈ భూలోకంలో ఎన్నో సూచనలు, నిదర్శనాలు ఉన్నాయని పేర్కొనటం జరిగింది. ఉదాహరణకు ఎండిన భూమిపై ఏమీ పండదు. వర్షం పడగానే ఆ

భూమిలో జీవం పుడుతుంది. ఎటుచూసినా పచ్చని పైర్లు కనబడతాయి. అదేవిధంగా మానవుణ్ని కూడా తిరిగి లేపి విచారించటం జరుగుతుంది. మంచి వారికి స్వర్గంలో, చెడ్డవారికి నరకంలో ప్రవేశింపజేయటం జరుగుతుంది. అదేవిధంగా మనలో కూడా ఒక అంతరాత్మ ఉంటుంది. అది మనకు చెడుపనిపట్ల సావధానపరుస్తుంది. మంచి పట్ల శాంతిస్తుంది. ఇప్పుడు ఈ వాక్యాల్లో శిక్షాప్రతిఫలాల చారిత్రక సాక్ష్యం ఇవ్వబడింది. అదేమిటంటే చెడుకు పాల్పడిన జాతులన్నిటిపై దైవశిక్ష అవతరించింది. లూత్ జాతి, ఫిరౌన్ జాతి, ఆద్ జాతి, సమూద్ జాతి, నూహ్ జాతి మొదలైన వారందరూ ఈ కోవకు చెందినవారే. వీరు మంచీ చెడులను సమానంగా భావించేవారు. సత్యాసత్యాలను ఒకటిగా భావించేవారు.

వాక్యాల వ్యాఖ్యానం :

38 : దైవాగ్రహానికి గురై నాశనమైన లూత్ జాతి పట్టణాలు మక్కా అవిశ్వాసులకు, ఇతర జాతులకు గుణపాఠాలు అయినట్లు మూసా (అ) శత్రువుల వినాశనంలో కూడా ఎన్నో గుణపాఠాలు ఉన్నాయి. విశ్వసించమని బోధించేందుకు అల్లాహ్ మూసా (అ) చేతికర్ర మహత్యాన్ని ఇచ్చి ఫిరౌన్ వద్దకు పంపాడు. కాని వాడు ధిక్కరించాడు, అతని సందేశాన్ని తిరస్కరించాడు. అంతేకాక తన జాతి వారితో ఇతడు మాంత్రికుడైనా అయి ఉండాలి లేదా పిచ్చివాడైనా అయి ఉండాలి, అంటే తన కనికట్టు ద్వారా తన జాతిని మోసగించాలని ప్రయత్నించాడు, ఇది మాంత్రికుల మహత్యం కాని, పిచ్చివాడి మహత్యం కాని అయి ఉండదని వీరందరికీ తెలిసి ఉండి కూడా తిరస్కరించారు. (తైసీరుర్రహ్మాన్)

40 : అల్లాహ్ ఇక్కడ మూసా (అ) మరియు ఫిరౌన్ వృత్తాంతాన్నీ సంక్షిప్తంగా పేర్కొన్నాడు. ఫిరౌన్ హద్దు మీరి ప్రవర్తించసాగాడు. విశ్వసిస్తాడనీ ఎలాంటి సూచనలు కనబడలేదు. అప్పుడు మేము వాడినీ, వాడి జాతినీ సముద్రంలో ముంచి వేసాము. వాడు చేసినవన్నీ పాపకార్యాలే. తానే విశ్వప్రభువని విర్రవీగాడు. అల్లాహ్‌ను తిరస్కరించాడు. తలబిరుసుతనం ఆఖరి అంచులకు చేరుకున్నాడు. (తైసీరుర్రహ్మాన్)

41, 42 : అంటే భయంకరమైన వినాశనాన్ని కొనితెచ్చే తుఫాను గాలులు దైవశిక్షగా అవతరించాయి. ఇవి ఎవరి వైపు వీచినా వారిని పొట్టులా మార్చివేసేవి. క్రుళ్ళి కృశించిన ఎముకల్లా మార్చివేసేవి. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

43 - 45 : అంటే మేము సమూద్ జాతి వారికి సన్మార్గాన్ని ప్రసాదించాము కాని వారు దాన్ని కాదని వక్రమార్గానికే ప్రాధాన్యత ఇచ్చారు. చివరికి వారు వ్యధాభరితమైన, భయంకరమైన కేకకు గురయ్యారు. మేము వారితో కొంతకాలం మాత్రమే సుఖాలు అనుభవించండి అని అన్నాము. వారు తమ ప్రభువునీ ధిక్కరించారు. భయంకరమైన కేక వారిని చుట్టుముంట్టింది. చూస్తున్నవారు చూస్తూనే ఉండిపోయారు. వారు మూడు రోజుల వరకు దైవశిక్ష కొరకు వేచి ఉన్నారు. నాల్గవ రోజు ప్రొద్దెక్కిన తర్వాత ఒక భయంకరమైన కేక వారిని చుట్టుముట్టింది. వారు పారిపోవాలని చూసారు. కాని ఏమాత్రం అవకాశం కూడా వారికి దొరకలేదు. దైవశిక్ష నుండి తప్పించుకోలేకపోయారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

47 : క్రింది వాక్యాల్లో అల్లాహ్ తన శక్తి సామర్థ్యాలను గురించి పేర్కొన్నాడు. ఆయన సర్వశక్తిమంతుడు. అన్నిటికీ ప్రభువు. ఇంకా తన దాసుల ఏకైక ఆరాధ్యుడు. మేము మా స్వశక్తితో ఆకాశాన్ని సృష్టించామని, సూర్యచంద్రులతో, నక్షత్రాలతో ఆకాశాన్ని అలంకరించామని, భూమిని పాన్పుగా చేసామని, ఇదంతా మా దాసులు లాభం పొందేందుకే అని చెప్పబడింది.

49 : ప్రతి వస్తువును మేము జతలుగా సృష్టించామని, ఏ వస్తువూ ఒంటరిగా లేదని, రాత్రీ పగలు, సూర్య చంద్రులు, భూమి ఆకాశం, విశ్వాసం-అవిశ్వాసం, జీవన్మరణాలు, అదృష్టదురదృష్టం, స్వర్గం-నరకం, చివరికి

జంతువుల్లో, కీటకాల్లో కూడా జతలు ఉన్నాయని, కేవలం అల్లాహ్‌యే భాగస్వామిలేనివాడని, ఆయన ప్రాణులన్నిటినీ ఒక్క వీర్యబిందువు ద్వారా సృష్టించాడని ఎన్నో సాక్ష్యాధారాలు ఉన్నాయి. అదేవిధంగా మృతులను కూడా తిరిగి లేపగల సమర్థుడు ఆయన. ప్రజలు దైవ వాక్యాలపై ఆలోచించాలి. (తైసీరుర్రహ్మాన్)

52 : అంటే మీ జాతి వారు మిమ్మల్ని మాంత్రికుడని, పిచ్చివాడని అనడం వల్ల మీరు ఏమాత్రం విచారించకండని అంతిమ ప్రవక్త (స)ను ఓదార్చటం జరిగింది. ఎందుకంటే అవిశ్వాస జాతులు తమ ప్రవక్తల పట్ల ఈ విధంగానే ప్రవర్తించారు. (తైసీరుర్రహ్మాన్)

53 : ప్రతి యుగంలో అవిశ్వాసులు ఈ విధంగా ప్రవర్తించటం పట్ల అల్లాహ్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాడు. ఒకరు మరొకర్ని తెలియపరచుకున్నట్లుగా ఉంది. ప్రవక్తలు ఎప్పుడు వచ్చినా మాంత్రికుడని, పిచ్చివాడని అనేవారు. అంటే వీరు తమ హద్దులను అతిక్రమించినందువల్లే మా ప్రవక్త గురించి ఇంతటి పరుష వాక్యం పలికారు. (తైసీరుర్రహ్మాన్)

57 : అల్లాహ్ తన గొప్పతనాన్ని, ఔన్నత్యాన్నీ గురించి పేర్కొంటూ అల్లాహ్ స్థానం ప్రాపంచిక యజమానుల వంటిది కాదని, ఎందుకంటే వారు సేవ చేయించుకుంటారు కాని అల్లాహ్ దాస్యం తప్ప మరి దేన్నీ కోరడు. ఎందుకంటే అల్లాహ్ అక్కరలేనివాడు. ఆయనే అందరికీ ఆహారం ప్రసాదిస్తాడు. ఆయన్ని ఎవరూ అశక్తుణ్ణి చేయలేరు. (తైసీరుర్రహ్మాన్)

60 : ఏ దైవశిక్షను గురించి వారికి వాగ్దానం చేయబడిందో అది వారి వినాశన దినం. అంటే ప్రళయం లేదా బద్ర్ యుద్ధం. అయితే మొదటి అభిప్రాయమే సరైనది.